క్లుప్తంగా

ముగిసిన బొడ్డెమ్మ ఉత్సవాలు



దుగ్గొండి/పర్వతగిరి/గీసుకొండ : బొడ్డెమ్మ ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా దుగ్గొండి, పర్వతగిరి, గీసుకొండ మండలాల్లో మహిళలు శనివారం సాయంత్రం బొడ్డెమ్మలను తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఉదయం నుంచే మహిళలు బొడ్డెమ్మను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటపాటలతో ఆడిపాడారు. నేటి నుంచి ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్నాయి.

ఆసరా పింఛన్ పెంచాలి



నర్సంపేట/దుగ్గొండి/నల్లబెల్లి/పర్వతగిరి : ఆసరా పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, బీహెచ్‌పీఎస్, చేయూత పెన్షనర్ల హక్కుల పోరాటం సంఘం, ఎంఎస్ఎఫ్, తదితర సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, పర్వతగిరి, తదితర మండలాల్లో శనివారం నిరసన తెలిపారు. నర్సంపేటలోని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే దుగ్గొండి, నల్లబెల్లి, పర్వతగిరి మండలాల్లో పంచాయతీ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

నర్సంపేట : పట్టణానికి చెందిన డ్యాగల శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. హన్మకొండలో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శ్రీనివాస్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడారు. సంఘం బలోపేతానికి 15 ఏళ్లుగా చేస్తున్న కృషిని గుర్తించి శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్టు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ మాట్లాడారు. బీసీల సంక్షేమానికి, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

డ్రైవర్ల కమిటీ ఎన్నిక

నర్సంపేట : పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ డ్రైవర్స్ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడిగా మాదాసి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి రాంబాబు, కోశాధికారిగా రావులపల్లి నాగరాజు, ప్రచార కార్యదర్శిగా ఎర్ర సురేష్, ముఖ్య సలహాదారుగా అల్వాల రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడారు. డ్రైవర్లు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



పర్వతగిరి : ఏపీ రాష్ట్రంలోని కర్నూలులో జరిగిన 12వ జాతీయ కరాటే పోటీల్లో మండలంలోని రోళ్లకల్ ఆర్‌డీఎఫ్ స్కూల్ విద్యార్థులు అజ్మీర అభినయ్, జరుపుల వివేక్ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఇద్దరు విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు బాషబోయిన రాములు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాములు మాట్లాడారు. విద్యార్థులు చదువులోనే కాకుండా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏహెచ్‌ఎంఈ రమేశ్, ఇన్‌చార్జ్ బాలరాజు, పీఈటీలు సునీల్, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

వర్ధన్నపేట : పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో పాదచారుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా.. మండలంలోని డీసీ తండాకు చెందిన భూక్య శ్రీను బస్టాండ్ సమీపంలో నడుచుకుంటున్న వెళ్తుండగా హన్మకొండ నుంచి ఖమ్మం వెళ్తున్న ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతన్ని ఢీకొట్టింది. స్థానికులు శ్రీనును 108 అంబులెన్స్ ద్వారా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ధర్మారంలో..

గీసుకొండ : ధర్మారంలోని వరంగల్–నర్సంపేట రహదారిలోని జెడ్పీ హైస్కూల్ వద్ద శనివారం రాత్రి ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదాన్ని మరొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ధర్మారానికి చెందిన గంగిరెద్దులను ఆడించే సారయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుడైన గౌస్‌పాషాకు స్వల్ప గాయాలయ్యాయి. సారయ్య పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

ఇక సాగు లెక్క పక్కా

● వంటల విస్తీర్ణం నమోదు మరూ

సంగెం : పంటల సాగు లెక్క పక్కాగా ఉండేలా ప్రస్తుత వానాకాలంలో మండలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వ్యవసాయ విస్తరణాధికారులు క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 7 గంటలకల్లా వెళ్లి మధ్యాహ్నం 12 గంటల వరకు పంటల నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. రైతు పేరు, సర్వే నంబర్, బ్యాంకు ఖాతా నంబర్, పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నంబర్‌తోపాటు ఏయే పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారనే వివరాలు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నారు. దీంతో మండలంలో ఎంత విస్తీర్ణంలో ఏయే పంటలు ఎంత సాగు చేశారనే సమాచారం పక్కాగా తేలనుంది.

25,200 ఎకరాల్లో పంటల సాగు

మండల పరిధిలో మొత్తం 25,200 ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో 24,900 ఎకరాల్లో రైతులు పలు రకాల పంటల సాగు చేస్తున్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మహిళా ఏఈఓలు 1800 ఎకరాల్లో, పురుష ఏఈఓలు 2 వేల ఎకరాల్లో చొప్పున డిజిటల్ క్రాపు బుకింగ్ సర్వే చేపట్టాల్సి ఉంటుంది. క్లస్టర్లలో సాగవుతున్న పంటల నమోదు (క్రాప్ బుకింగ్) చేశాక, రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు పంపిస్తారు. వరి నమోదు చేస్తున్నపుడు అందులో రకాలు తప్పనిసరిగా పేర్కొంటారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తున్న క్రమంలో కొనుగోలు సమయంలో అనుకూలత కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 25 నాటికి క్రాప్ బుకింగ్ పూర్తి చేసి 27వ తేదీ నాడు గ్రామ పంచాయతీల్లో వివరాలు ప్రదర్శించాల్సి ఉంటుంది. అందులో తప్పులుంటే నవంబర్ 1 వరకు దరఖాస్తులు స్వీకరించి సరి చేశాక తుది జాబితాను నవంబర్ 5న ప్రదర్శిస్తారు.



పంటలను నమోదు చేస్తున్న ఏఈఓ సాగర్

నిర్దేశిత విధానంలో నమోదు

నిబంధనల మేరకు నిర్దేశిత విధానంలో పంట నమోదు చేపట్టాలి. గడువులోగా ప్రక్రియ పూర్తి చేసి జాబితా ప్రదర్శించేలా ఏఈఓలకు అవగాహన కల్పించాం. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాకే మొబైల్ యాప్‌లో ఏఈఓలు వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఏవైనా అభ్యంతరాలుంటే రైతులు దరఖాస్తు అందజేస్తే విచారించి సరి చేసే అవకాశం ఉంది.

– జ్యోత్స్న భవాని, ఏఓ

బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తాం

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

సాక్షి ఎఫెక్ట్..

నెక్కొండ : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భరోసా ఇచ్చారు. 'ఆర్టీసీ ప్రయాణికులకు తిప్పలు' శీర్షికతో 'సాక్షి' దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ (ఆర్ఎం) విజయభాను, నర్సంపేట డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న, ఇతర అధికారులతో కలిసి బస్టాండ్ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే మాధవరెడ్డి సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. జిల్లాలో ఏకైక పెద్ద రైల్వేస్టేషన్ కలిగిన ఉన్న మండల కేంద్రంలో ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తడం బాధాకరమన్నారు. ఇతర ప్రాంతాల నుంచి సైతం ప్రజలు మండల కేంద్రానికి వచ్చి రైళ్లలో సుదూర ప్రాంతాలకు వెళ్తారని చెప్పారు. బస్టాండ్‌లోని సమస్యలను ప్రయాణికులు పలుమార్లు ప్రస్తావించారని గుర్తు చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించారని తెలిపారు. బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం, ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం, తదితరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కి అశోక్, కుసుమ చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, గరికపాటి హన్మంత్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు లావుడ్యా తిరుమల్ చౌహాన్, మాదాసు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఆర్ఎం

జాగ్రత్తలతో పంటల్లో తెగుళ్ల నివారణ

● ఆహార భద్రత కన్సల్టెంట్ సారంగం

రాయపర్తి : సరైన జాగ్రత్తలు తీసుకుంటే పంటల్లో తెగుళ్లను నివారించొచ్చని జాతీయ ఆహార భద్రత కన్సల్టెంట్ సారంగం తెలిపారు. మండల వ్యవసాయ అధికారి (ఏఓ) గుమ్మడి వీరభద్రం ఆధ్వర్యంలో మండలంలోని గట్టికల్, గణేశ్‌కుంటతండా గ్రామాల్లో శనివారం ఏరువాక–సాగుబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగం మాట్లాడారు. వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి చిరు పొట్టదశలో యూరియా 35 కిలోల తోపాటు 15 కిలోల ఎంఓపీ వేయాలన్నారు. ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు, 6 కిలోల ఫిప్రొనిల్ గుళికలు ఎకరం చొప్పున పలుచగా నీరు ఉంచి అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని మనుబోతులగడ్డలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సౌజన్య మాట్లాడారు. డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారీ చేస్తే పర్యావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడొచ్చని తెలిపారు. సమావేశంలో ఏఓ బోగ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కల్పన, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : రైతులతో మాట్లాడుతున్న సారంగం

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంటలో తైవాన్ స్ప్రేయర్, డ్రోన్ ఉపయోగించి నానో యూరియా స్ప్రే చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఏఓ విజయ్, కేవీకే శాస్త్రవేత్త సౌమ్య, ఉద్యానవన అధికారి అరుణ, ఏఈఓ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత సామాజిక బాధ్యత

● బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళీప్రసాద్

గీసుకొండ/నర్సంపేట/రాయపర్తి : పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ అభివర్ణించారు. సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గీసుకొండ, నర్సంపేట, రాయపర్తి మండలాల్లోని పలు ఆలయాల్లో నాయకులు, కార్యకర్తలు శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. చెత్తాచెదారాన్ని తొలగించి ఆలయాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గీసుకొండలో డాక్టర్ కాళీప్రసాద్, నర్సంపేటలో సందీప్, రాయపర్తిలో అనిల్ మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పాదిల్ల రాంచందర్, వద్దకొండ రవి, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా నియోజకవర్గ మాజీ కన్వీనర్ మనీశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ : శుభ్రం చేస్తున్న నాయకులు

ప్రకృతిని కాపాడాలి



నర్సంపేట : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని అటవీ శాఖ రేంజ్ అధికారి రవికుమార్ కోరారు. పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు పోడెం కాంతారావు ఆధ్వర్యంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు సిద్దబోయిన స్వరూప విద్యార్థులతో టిష్యూ పేపర్ బౌల్‌లో విత్తనాల పెంపకం, తయారీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథిగా రవికుమార్ హాజరై విద్యార్థులు మొక్కలు అందజేసి మాట్లాడారు. ప్రతి ఇంటి ఆవరణలోనూ మొక్కలు నాటి పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వాణి, భాస్కర్, రాధిక, రాజమౌళి, రమేశ్, రాజేశ్, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి గోల్డ్ మెడల్



పర్వతగిరి : మండలంలోని చౌటపల్లికి చెందిన గుర్రం విజయ యాదగిరి దంపతుల కుమార్తె శిరీష తెలంగాణ వీసీ నర్సింహారావు వెటర్నరీ యూనివర్సిటీ నుంచి 2023 బ్యాచ్ పాస్ అవుట్ సందర్భంగా దిశా గోల్డ్ మెడల్ అందుకుంది. శిరీషకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్ఞాన ప్రకాశ్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్‌తోపాటు డాక్టరేట్ పట్టా అందజేశారు. శిరీషను గ్రామస్తులు అభినందించారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు

నర్సంపేట, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి, దుగ్గొండి, వర్ధన్నపేట, పర్వతగిరి, సంగెం, రాయపర్తి మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో, స్కూళ్లలో, విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మలను అంగరంగ వైభవంగా అలంకరించి పేర్చారు. సందడి చేశారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ : స్థానిక ప్రైమరీ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న టీచర్లు, విద్యార్థులు



నర్సంపేట : బతుకమ్మతో ఆర్డీఓ, తదితరులు



నర్సంపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



నర్సంపేట : బతుకమ్మతో వస్తున్న ఎస్సై స్వాతి



నర్సంపేట : విజ్‌డమ్ హైస్కూల్‌లో..



ఖానాపురం : మోడల్ స్కూల్‌లో..



సంగెం : మండల కేంద్రంలోని స్కూల్‌లో..



రాయపర్తిలో..



నల్లబెల్లి : పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో..



దుగ్గొండి : స్థానిక హైస్కూల్‌లో..



వర్ధన్నపేట : బతుకమ్మలతో ఎంపీడీఓ వెంకటరమణ, తదితరులు



పర్వతగిరి : జెడ్పీ హైస్కూల్‌లో..

చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్

నర్సంపేట/ఖానాపురం/దుగ్గొండి/రాయపర్తి/పర్వతగిరి : విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి శ్రీధర్, ఎంఈఓ గాయపు లింగారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నీరజ, ఎంపీడీఓలు నల్ల శ్రీవాణి, గుగులోతు కిషన్ నాయక్, లెక్కల అరుంధతి, విషయ నిపుణులు రమేశ్, వెంకటయ్య, సదానందం స్పష్టం చేశారు. చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపురం, రాయపర్తి, పర్వతగిరి, గీసుకొండ, తదితర మండలాల్లోని కేజీబీవీల్లో, ప్రభుత్వ స్కూళ్లలో శనివారం స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.



ఖానాపురం : మాట్లాడుతున్న మురళీధర్

విద్యార్థుల ఉన్నతిలో సమన్వయం కీలకం



సంగెం : విద్యార్థులు ఉన్నతి సాధించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం కీలకమని జిల్లా మైనింగ్ శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మండలంలోని కాపులకనిపర్తి ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన పేరెంట్స్, టీచర్ మీట్‌కు ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను నిరంతరం పర్యవేక్షిస్తూ సరైన దారిలో పెట్టాలని, ఉత్తములుగా తీర్చిదిద్దడంలో చొరవ చూపాలని చెప్పారు. అంతకు ముందు మధ్యాహ్న భోజనాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు అందించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మమత, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు రాజన్న, పద్మజ, వినోద, స్వప్న, రవీందర్, గోపీ, రతన్, పూర్ణచందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో నాటుకోళ్ల మృతి

వర్ధన్నపేట : పట్టణంలోని తూర్పు తాటి వనంలో వీధి కుక్కల దాడిలో 40 నాటుకోళ్లు మృతి చెందాయి. ఈ సందర్భంగా బాధిత రైతు కత్తి రాజశేఖర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. రాజశేఖర్ వ్యవసాయ క్షేత్రంలో కంచె వేసి పెంచుకుంటున్న నాటుకోళ్లపై కుక్కలు దాడి చేశాయి. తాను రూ.15 వేలకుపైగా నష్టపోయినట్టు బాధితుడు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు



సంగెం : ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందని ఎంపీడీఓల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాక శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఎంపీడీఓగా పని చేసి పెద్దపల్లి జిల్లా మంథని డీఎల్‌పీఓగా పదోన్నతిపై బదిలీ అయిన మారుపట్ల కొమురయ్యకు స్థానిక రైతు వేదికలో ఉద్యోగులు శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. కొమురయ్య నిబద్ధతతో విధులు నిర్వర్తించారని చెప్పారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం కొమురయ్యను అధికారులు, నాయకులు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు కాసర్ల రవీందర్, ఎంపీడీఓ సునీల్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎంపీఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసం

నర్సంపేట : చెన్నారావుపేట మండలం జోజిపేట నారాయణతండా (జోక్యతండా)లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ పోషకాహారంపై తల్లులు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శౌరీలు, జీపీ కార్యదర్శి రాములు పాల్గొన్నారు.

అమీనాబాద్‌లో..

అమీనాబాద్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు రాధిక, సంధ్యారాణి పోషకాహారంపై తల్లులు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సన్మానం

నర్సంపేట : పట్టణంలోని పద్మశాలీ గార్డెన్‌లో ఎన్‌పీడీసీఎల్ నూతన కమిటీ అధ్యక్షుడు ఆనందం, కార్యదర్శి కుమారస్వామితోపాటు సభ్యులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ యూనియన్ అధ్యక్షుడు ఆనందం మాట్లాడారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ తిరుపతి, ఏఏఓ మధుసూదన్‌రెడ్డి, ఏడీఈలు లక్ష్మణ్, రాజేశ్‌రెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి

నర్సంపేట : లంబాడీలు, ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టేలా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎంపీ సోయం బాబురావు చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని మానుకోట లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ వైస్ చైర్మన్ గుగులోతు కిషన్ నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసూనాయక్ డిమాండ్ చేశారు. మానుకోటలో ఈనెల 28న తలపెట్టిన లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ ర్యాలీ, ఆత్మగౌరవ సభ కరపత్రాలను పట్టణంలో వారు శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. సభను విజయవంతం చేయాలని కోరారు.